స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 128 | శనివారం, సెప్టెంబర్ 26, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 128 | SATURDAY, SEPTEMBER 26, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## రాష్ట్రంలో కొత్తగా 200 కోర్టులు

- హైకోర్టు ప్రతిపాదనల మేరకు జూనియర్ సివిల్ కోర్టులు
- మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే 70..
- వేగంగా విచారణలు, కోర్టులపై భారం తగ్గించే లక్ష్యంతో చర్యలు

2 లో..





# 'కేరళం రాజకీయ గాలి దేశమంతా ప్రభావితం చేయాలి

- ఇక్కడి ఫలితాలతోనే దేశ రాజకీయాల్లో మార్పు మొదలవ్వాలి
- ప్రస్తుతం సంఘ్ పరివార్, గాంధీ పరివార్ మధ్యే రాజకీయ పోరాటం
- ఓట్లు, ఎన్నికల గుర్తులు, నిధులు, పార్టీల దొంగతనం జరుగుతోంది
- కేంద్రంలోని అధికార బీజేపీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరోక్ష విమర్శలు
- యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణలు
- సీఎంకి రేవంత్‌కి 'ఆర్యదాన్ ముహమ్మద్-2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్' అవార్డు
- రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్యుల సంక్షేమానికి గుర్తింపుగా పురస్కారం

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి కేరళలో ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్-2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు' లభించింది. నిలంబూరులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ కే.సీ. వేణుగోపాల్ సీఎం రేవంత్‌రెడ్డికి ఈ పురస్కారాన్ని అందజేశారు. కేరళకు చెందిన దివంగత కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఈ అవార్డును ఏర్పాటు చేసింది. పురస్కారం కింద రూ.లక్ష నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందించారు. రైతులు, వెనుకబడిన వర్గాలు, ఇతర సామాజిక వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వం, ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయన చూపుతున్న నిబద్ధతను పరిగణనలోకి తీసుకుని అవార్డుకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ చైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ తెలిపారు. ఐదు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్‌కు సేవలందించిన ఆర్యదాన్ ముహమ్మద్ నాలుగు వేర్వేరు ప్రభుత్వాల్లో మంత్రిగా పని చేశారని, ప్రజాసేవ, లౌకిక విలువలు, సామాన్యుల సంక్షేమానికి కృషి చేశారని ఆయన గుర్తుచేశారు. ఆయన నాలుగో వర్ధంతి సందర్భంగా అవార్డు ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్యదాన్ ముహమ్మద్ సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన పేరుతో ఏర్పాటు చేసిన అవార్డును అందుకోవడం గౌరవంగా ఉందన్నారు. కేరళ వెలుపల నుంచి మిగతా 2లో..

# హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణ

- గచ్చిబౌలి విప్రో సర్కిల్ వద్ద నేడు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- దేశ ఆర్థిక ప్రగతికి దిశానిర్దేశం చేసిన మహోన్నత ఆర్థికవేత్త: మంత్రి పొన్నం



హైదరాబాద్, సెప్టెంబరు 25 (వార్త వేదిక సూర్య):

మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ కాంస్య విగ్రహావిష్కరణకు హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఐటీ కారిడార్‌లో విప్రో సర్కిల్ వద్ద ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న నేపథ్యంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను మంత్రి గుర్తు చేసుకున్నారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులకు దోహదపడ్డాయని తెలిపారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఆర్థిక స్థిరత్వం కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

### హక్కులు, అవకాశాల విస్తరణకు కృషి

మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం వంటి కీలక చట్టాలు, కార్యక్రమాలు అమల్లోకి వచ్చాయని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో ఆయన సేవలు మిగతా 2లో..




# గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ గణనాథుడు కన్నుల పండువగా శోభాయాత్ర

- భక్తుల కోలాహలం, సాంప్రదాయ మేళతాళాల నడుమ అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం
- మహాగణపతిని కడసారి దర్శించుకునేందుకు లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు
- దారి పొడవునా 'జై బోలో గణేశ్ మహరాజ్ కీ'.. అంటూ నీరాజనాలు
- జనసంద్రంగా ట్యాంక్‌బండ్ పరిసరాలు
- 20వేల మంది పోలీస్ సిబ్బందితో భద్రతా వలయం
- 10వేల సీసీ కెమేరాలు, 24 డ్రోన్లు, హైరైజ్ కెమేరాలతో నిఘా
- బాలాపూర్ లడ్డూ రికార్డ్ బ్రేక్
- ఈసారి వేలంలో రూ.39 లక్షలు పలికిన ధర

హైదరాబాద్/ఖైరతాబాద్, సెప్టెంబర్ 25 (వార్త వేదిక సూర్య):

పదకొండు రోజుల పాటు భక్తులతో ధూప దీప నైవేద్యాలందుకున్న ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరుకున్నాడు. అశేష భక్త వాహిని జయజయధ్వానాల మధ్య ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది. ఈ క్రతువును చూసేందుకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో హైదరాబాద్ నగరం జనసంద్రంగా మారింది. తొలుత బాహుబలి క్రేన్‌లో సాంకేతిక లోపంతో బడా గణేశ్ టస్కర్‌పైకి ఆలస్యంగా మిగతా 2లో..





# ఆదిలాబాద్‌లో శిశువులు, గర్భిణుల మరణాలపై అధ్యయన కమిటీ

- ఏడుగురు సభ్యులతో ఏర్పాటు చేసిన తెలంగాణ రక్షణ సేన
- క్షేత్రస్థాయిలో వైద్య సేవలు, మరణాలకు కారణాలపై సమగ్ర అధ్యయనం

2 లో..

# భూసేకరణలో దళారుల చేతిలో మోసపోవద్దు

2 లో..

- ఎక్కువ నష్టపరిహారం ఇప్పిస్తామంటూ మోసం చేసే మధ్యవర్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నేరుగా నష్టపరిహారం చెల్లింపు: కలెక్టర్ కోయ శ్రీహర్ష



# ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల అభివృద్ధిపై సీతక్క సమీక్ష

- అక్టోబర్ 2026 నుంచి జూన్ 2027 వరకు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలపై చర్చ

2 లో..




వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY సంపుటి:2 | సంచిక: 128 శనివారం 26 సెప్టెంబర్, 2026

# రాష్ట్రంలో కొత్తగా 200 కోర్టులు

హైకోర్టు ప్రతిపాదనల మేరకు జూనియర్ సివిల్ కోర్టులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే 70..

వేగంగా విచారణలు, కోర్టులపై భారం తగ్గించే లక్ష్యంతో చర్యలు

హైదరాబాద్, సెప్టెంబరు 25 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో కొత్తగా 200 జూనియర్ సివిల్ కోర్టుల ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. న్యాయస్థానాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతోపాటు ఇప్పటికే ఉన్న కోర్టులపై భారాన్ని తగ్గించేందుకు 33 జిల్లాల్లో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులను మంజూరు చేసింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి బి.పాపిరెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నిజానికి రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 594 అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులను, ఆ కోర్టుల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, మౌలిక వసతులను మంజూరు చేయాలని రాష్ట్ర హైకోర్టు గత ఏడాది డిసెంబర్ 29న ప్రభుత్వానికి ప్రతిపాదించింది. దానిని పరిశీలించిన ప్రభుత్వం మొదటి దశగా 200 కోర్టులను మంజూరు చేసింది. అవసరమైన సిబ్బంది, మౌలిక వసతుల కోసం ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు పేర్కొంది. కోర్టుల ఏర్పాటు, తదనంతర అంశాలకు సంబంధించి తగిన చర్యలు చేపట్టాలని హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్)కు సూచించింది. ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన 200 జూనియర్ సివిల్ కోర్టుల్లో 71 అంటే దాదాపు మూడో వంతు కోర్టులు గ్రేటర్ హైదరాబాద్, సమీపంలోని మూడు జిల్లాలోనే ఉండటం గమనార్హం. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 30, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 25, హైదరాబాద్ జిల్లాలో 16 కోర్టులు ఏర్పాటు కానున్నాయి. ఇక నల్లగొండ జిల్లాకు 10, సంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు 8 చొప్పున, హనుమకొండ, కరీంనగర్, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు 7 చొప్పున, నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు 6 చొప్పున, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, పెద్దపల్లి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు 5 చొప్పున, రాజన్న సిరిసిల్ల జిల్లాకు 4, జనగామ, కామారెడ్డి, మహబూబాబాద్, మెదక్, నాగర్ కర్నూల్, వికారాబాద్, వనపర్తి జిల్లాలకు 3 చొప్పున, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబ్‌నగర్, నారాయణపేట, నిర్మల్ జిల్లాలకు 2 చొప్పున, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ములుగు జిల్లాలకు ఒక్కొక్కటి చొప్పున జూనియర్ సివిల్ కోర్టులు మంజూరు అయ్యాయి.

# సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

సిరిసిల్ల, సెప్టెంబరు 25 (వార్త వేదిక సూర్య):

పలు అభివృద్ధి పనుల శంకు స్థాపనకు సీఎం రేవంత్‌రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లాకు రానున్నారని, పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈనెల 30న సీఎం రేవంత్‌రెడ్డి రాక నేపథ్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, అలాగే సిరిసిల్ల రగుడు బైపాస్ రోడ్డు వద్ద ఉన్న మైదానంలో పబ్లిక్‌మీటింగ్ నిర్వహించను న్నారని తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్‌బాబు, కేవస్ బీ కుమారి, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత పాల్గొన్నారు.

# ఇండిగో విమానంలో సాంకేతిక లోపం

తిరుపతి నుంచి హైదరాబాద్‌కు ఆలస్యంగా పయనం

రేణిగుంట, సెప్టెంబరు 25: టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఇండిగో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. శుక్రవారం మధ్యాహ్నం 1.50 గంటలకు హైదరాబాదు నుంచి తిరుపతి విమానాశ్రయానికి వచ్చిన ఇండిగో విమానం 2.25 గంటలకు హైదరాబాదుకు బయలుదేరాల్సి ఉండగా, సాంకేతిక లోపం తలెత్తడంతో గంట ఆలస్యంగా 125 మంది ప్రయాణికులతో బయలుదేరింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే మరోసారి విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో సురక్షితంగా తిరుపతి విమానాశ్రయంలో దించారు. మరో విమానంలో ప్రయాణికులను హైదరాబాదుకు పంపించారు.

# ‘కేరళం రాజకీయ గాలి దేశమంతా ప్రభావితం చేయాలి’

(మొదటి పేజీ తరువాయి)

ఈ పురస్కారానికి ఎంపికైన తొలి వ్యక్తిగా నిలవడం మరింత ప్రత్యేకమని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తగా, రాహుల్‌గాంధీ నాయకత్వంలోని బృందంలో ఒక కార్యకర్తగా ఈ అవార్డును స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కేరళ ప్రజలు లౌకికవాదానికి అండగా నిలుస్తూ కాంగ్రెస్, ఆ పార్టీ నాయకులకు మద్దతు ఇస్తున్నారని పేర్కొంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

**‘కేరళం గాలి దేశమంతా ప్రభావితం చేయాలి’**

కేరళ రాజకీయాలకు దేశ రాజకీయాల్లో ప్రత్యేక ప్రాధాన్యం ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. వాతావర ణ నిపుణులు రుతుపవనాల కోసం కేరళ వైపు చూ సినట్లే, దేశ రాజకీయ పరిణామాలను అర్థం చేసుకో వడానికి కూడా కేరళను ఒక సంకేతంగా చూడవచ్చ న్నారు. 1991లో కేరళలో కరుణాకరన్ ముఖ్యమం త్రిగా ఉన్న సమయంలో పీవీ నరసింహారావు ప్రధా నమంత్రి అయ్యారని, 1996లో కేరళలో కమ్యూని స్టులు అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో కాం గ్రెస్ అధికారాన్ని కోల్పోయిందని, 2001లో ఏకే ఆంటోనీ ముఖ్యమంత్రి కాగా 2004లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ఆయన ప్రస్తావిం చారు. 2026లో కేరళలో కాంగ్రెస్ విజయం సాధిం చడంతో కొత్త రాజకీయ గాలి మొదలైందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేరళ నుంచి ప్రారంభమైన ఈ గాలి దేశమంతా తుపానుగా మారాలని పిలుపునిచ్చారు.



‘సంఘ్ పరివార్ దేశాన్ని విభజిస్తోంది’

ప్రస్తుతం దేశంలో సంఘ్ పరివార్, గాంధీ పరివార్ మధ్య రాజకీయ పోరాటం జరుగుతోందని రేవంత్‌రెడ్డి అన్నారు. సంఘ్ పరివార్ మతం, భాష, సంస్కృతి, కులం వంటి అంశాల ద్వారా దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. గాంధీ పరివార్ దేశ ఐక్యత కోసం కృషి చేస్తోందన్నారు. మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు దేశం కోసం ప్రాణత్యాగం చేశారని, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలు అధికార పదవులను త్యజించారని అన్నారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ విలువలను కాపాడటమే ఆర్యదాన్ ముహమ్మద్‌కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. దేశంలో ఓట్ల దొంగతనం, పార్టీల దొంగతనం, ఎన్నికల గుర్తుల దొంగతనం, నిధుల దొంగతనం జరుగుతున్నాయంటూ కేంద్రంలోని అధికార బీజేపీపై రేవంత్‌రెడ్డి పరోక్షంగా ఆరోపణలు చేశారు. యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉన్న ఓటు హక్కును పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో భారత ఐక్యత కోసం కార్యక్రమాలు కొనసాగుతున్నాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర, కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సందర్భాలను గుర్తుచేసుకున్నారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు కేరళ నుంచి పార్లమెంట్‌కు ఎన్నిక కావడం వల్ల తనకు ఈ రాష్ట్రంతో మరింత అనుబంధం ఏర్పడిందన్నారు.

**‘రాహుల్‌ని ప్రధానమంత్రిగా చూడటమే నా లక్ష్యం’**

తనకు వ్యక్తిగత రాజకీయ ఆశలు లేవని రేవంత్‌రెడ్డి అన్నారు. 2006లో క్షేత్రస్థాయి నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి జెడ్పీటీసీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వంటి వివిధ పదవుల్లో పనిచేసినట్లు తెలిపారు. ఇక తన ముందున్న ఏకైక లక్ష్యం రాహుల్‌గాంధీని భారత ప్రధానమంత్రిగా చూడటమేనని చెప్పారు. కేరళలో ప్రారంభమైన రాజకీయ మార్పు గాలి దేశంలోని ప్రతి ఇంటికి, ప్రతి వీధికి, ప్రతి గ్రామానికి, ప్రతి నగరానికి, ప్రతి రాష్ట్రానికి విస్తరించాలని రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. దేశాన్ని మతతత్వ శక్తుల నుంచి కాపాడేందుకు రాహుల్‌గాంధీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

# హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పార్లమెంట్ సభ్యుడిగా ఆయన మార్గదర్శకత్వంలో పనిచేసే అవకాశం తనకు లభించడం గర్వకారణమని మంత్రి తెలిపారు. ఆయన సహకారంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే అవకాశం కలిగిందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రాంతీయ అభివృద్ధికి కేంద్ర సహకారం అందించడంలో మన్మోహన్ సింగ్ చూపిన సానుకూల దృక్పథాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని పేర్కొన్నారు.

**తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని అప్పటి కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు 2009లో ప్రక్రియ ప్రారంభం కావడం నుంచి 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు జరిగిన పరిణామాల్లో ఆయన ప్రభుత్వ పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు.

**భావితరాలకు స్ఫూర్తిగా విగ్రహం**

గచ్చిబౌలిలోని విప్రో సర్కిల్ వద్ద మన్మోహన్ సింగ్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయన సేవలను స్మరించుకోవడం గర్వకారణమని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయన సేవలకు తగిన గౌరవం కల్పిస్తూ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ విగ్రహం కేవలం స్మారక చిహ్నంగా కాకుండా దేశ నిర్మాణంలో మన్మోహన్ సింగ్ అందించిన సేవలు, ఆర్థిక దూ రదృష్టి, ప్రజాసేవా విలువలు, నిరాడంబర నాయక త్వాన్ని భావితరాలకు గుర్తుచేసే చిహ్నంగా నిలు స్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా గౌరవించబడిన ఆర్థికవేత్తగా, దేశ ఆర్థిక ప్రగతికి బలమైన పునాదులు వేసిన నాయకుడిగా మన్మోహన్ సింగ్ పేరు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పొన్నం ప్రభాకర్ అన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

# బై బై గణేశా



(మొదటి పేజీ తరువాయి)

చేరాడు. ఉదయం 6 గం టలకు ప్రారంభం కావాల్సిన శోభాయాత్ర, క్రేన్‌లో సమస్య కారణంగా 3 గంటల ఆల స్యంగా 9 గంటలకు ప్రారంభమైంది. జై బో లో గణేశ్ మహరాజ్ కీ జై అంటూ భక్తుల జ యజయధ్వానాలు మార్మోగాయి. అశేష భక్త జనావళి నినాదాల మధ్య ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరాడు. బడా గణేశ్ శోభాయాత్ర ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. భక్తు ల కోలాహలం మధ్య సంప్రదాయ మేళతాళా లతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర ట్యాం క్‌బండ్ క్రేన్ 4 వద్దకు చేరుకుంది. భక్తులు గణనాథుడిపైకి పుష్పాలు చల్లుతూ, డోలు వాయిస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఆ గ ణనాథుని కడసారి చూసేందుకు జనం తండో పతండాలుగా తరలివచ్చారు. దారి పొడవునా జై బోలో గణేశ్ మహరాజ్ కీ అంటూ నీరాజనాలు పలికారు. సెన్సేషన్ థియేటర్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ పక్క నుంచి సచివాలయం మీదుగా సాగర తీరానికి గణేశుడు చేరుకున్నాడు. నిమజ్జనాల సంద ర్భంగా హైదరాబాద్‌లో ఆ ధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు చర్యలు చేప ట్టారు. నగరాన్ని భారీ భద్రతా వలయంలోకి తీసుకొచ్చారు. 20 వేల మందికి పైగా సిబ్బం దితో పాటు కేంద్ర బలగాలను రంగంలోకి దించారు. ఇక మహా నిమజ్జన శోభాయాత్రను క్షణక్షణం పర్యవేక్షించేందుకు హైదరాబాద్ సిటీ పోలీస్ అత్యాధునిక సాంకేతికతను విని యోగించింది. 10 వేల సీసీ కెమెరాలు, 24 డ్రోన్లు, హైరైజ్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసింది.

**రూ.39 లక్షలు పలికిన బాలాపూర్ లడ్డూ**

బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం పాట ముగిసింది. ఏటేటా భక్తుల్లో అంచనాలను పెంచుతూ దేశ విదేశాల్లోని తెలుగు వారిని ఆకర్షించే ఈ లడ్డూ వేలం పాట, ఈ ఏడాది మరింత రసవత్తరంగా సాగింది. ఈసారి నిర్వహించిన వేలంలో రికార్డు స్థాయిలో రూ.39 లక్షలు పలికింది. ఈసారి వనస్థలిపురం సాహెబ్‌నగర్‌కు చెందిన సామ ప్రణీత్ రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. వేలంలో పాల్గొనేందుకు 8 మంది తమ పేర్లను నమోదు చేసుకోగా, చివరికి ప్రణీత్ రెడ్డిని అదృష్టం వరించింది. గతేడాది బాలాపూర్ లడ్డూ రూ.35 లక్షలు పలికిన సంగతి తెలిసిందే. ప్రతి ఏటా నిర్వహిస్తున్న వేలం పాటలో లడ్డూ రికార్డు స్థాయి ధర పలుకుతుంది. అందుకే భక్తులంతా బాలాపూర్ లడ్డూ వేలం పాట కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తుంటారు. 1994 సంవత్సరంలో రూ.450తో మొదలైన లడ్డూ వేలం, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రూ.వందలు, రూ.వేలు దాటి అత్యధికంగా రూ.లక్షలు పలుకుతోంది. స్థానికులు, స్థానికేతరుల మధ్య జరిగే ఈ వేలం పాటలో నువ్వా-నేనా అన్నట్లు వేలం జరుగుతుంది. 2001 వరకు బాలాపూర్ లడ్డూ రూ.వేలల్లోనే పలికింది. 2002లో తొలిసారిగా కందాడ మాధవరెడ్డి రూ.1.5 లక్షలకు లడ్డూ దక్కించుకున్నారు. ఆ తర్వాత ఏడాది నుంచి ఒక్కో రూ.లక్ష పెరుగుతూ వచ్చింది. 2007లో స్థానికుడు రఘునందన చారి రూ.4.15 లక్షలకు పాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. అప్పటి వరకు ఒక్కో రూ.లక్ష పెరుగుతూ వచ్చిన లడ్డూ ధర, ఆ సంవత్సరం ఏకంగా రూ.2 లక్షలు దాటింది. 2015లో బాలాపూర్ లడ్డూ రూ.10 లక్షలు దాటి రికార్డు సృష్టించింది. కల్లెం మదన్ మోహన్ రెడ్డి రూ.10.32 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. 2016లో రూ.4 లక్షలు పెరిగింది. ఆ సంవత్సరం మేడ్చల్‌కు చెందిన స్కైలాబ్ రెడ్డి రూ.14.65 లక్షలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. 2017లో నాగం తిరుపతి రెడ్డి రూ.15.60 లక్షలకు లడ్డూ పొందగా, 2018లో స్థానికేతరుడు తేరేటి శ్రీనివాస్ గుప్తా రూ.16.60 లక్షలకు బాలాపూర్ లడ్డూను దక్కించుకున్నారు. 2020లో కరోనా కారణంగా వేలం వేయకుండా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లడ్డూ అందజేశారు. గతేడాది రూ.35 లక్షలు పలికిన ఈ లడ్డూ, ఈసారి ఆ ధరను దాటి రికార్డు స్థాయిలో రూ.39 లక్షలు పలికింది.

## ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనం

- నిర్వాహకులు, భక్తులు సహకరించి ప్రక్రియను వేగవంతం చేయాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (వార్త వేదిక సూర్య):

హైదరాబాద్‌లో 11 రోజులుగా ఘనంగా నిర్వహించిన గణేశ్ ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగుతోంది. ఖైరతాబాద్ బడా గణేశ్, బాలాపూర్ గణేశ్‌తో పాటు జంట నగరాల్లోని వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణేశ్ విగ్రహాల నిమజ్జనం కొనసాగుతోంది. మధ్యాహ్నం ఖైరతాబాద్ మహాగణ పతి నిమజ్జనం పూర్తయింది. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేర కు ప్రభుత్వంలోని అన్ని శాఖలను సమన్వయం చే స్తూ భక్తులు, ఉత్సవ నిర్వాహకులకు ఎలాంటి ఇ బ్బందులు కలగకుండా చర్యలు చేపట్టినట్లు చెప్పా రు. నిమజ్జన ఏర్పాట్లను డీజీపీ, జిల్లా కలెక్టర్, జీహె చ్ఎంసీ కమిషనర్, పోలీస్ కమిషనర్ తదితర అధికారులు సమన్వయంతో పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. నిమజ్జన మార్గాల్లో ఏరియల్ సర్వే నిర్వహించామని, ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా, పూర్తిగా నియంత్రణలో ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం నిమజ్జన ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని మంత్రి తెలిపారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు సహకరించి విగ్రహాల తరలింపును వీలైనంత త్వరగా పూర్తి చేసి నిమజ్జన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. వీలైనంత త్వరగా, రేపు ఉదయం నాటికి నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. ప్రజలంతా భక్తిపారవశ్యంతో గణేశ్ నిమజ్జన వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఎంజే మార్కెట్, చార్మినార్ తదితర ప్రాంతాల్లో అక్కడక్కడా ట్రాఫిక్ రద్దీ ఏర్పడినప్పటికీ, సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తూ అన్ని శాఖల సమన్వయంతో ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. నిమజ్జన ప్రక్రియ ఎప్పటిలాగే ప్రశాంతంగా, విజయవంతంగా కొనసాగుతోందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.





# ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల అభివృద్ధిపై సీతక్క సమీక్ష

అక్టోబర్ 2026 నుంచి జూన్ 2027 వరకు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలపై చర్చ

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (వార్తా వేదిక సూర్య):

హనుమకొండ కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల ప్రాంతీయ సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయా శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. సమావేశంలో అక్టోబర్ 2026 నుంచి జూన్ 2027 వరకు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు గ్రామస్థాయిలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై అధికారులతో చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ, వీఓ, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. హ్యామ్ రహదారుల నిర్మాణం, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పరిస్థితి, పెండింగ్‌లో ఉన్న పనులపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ దాన కిషోర్, కమిషనర్ దివ్య దేవరాజన్, హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, అడిషనల్ కలెక్టర్లు, మిషన్ భగీరథ ఈఎన్‌సీ కృపాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈఎన్‌సీ జగదీశ్వర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. తాజా గణాంకాలు, ఆయా శాఖల పరిధిలోని అభివృద్ధి పనుల పురోగతి, పెండింగ్ పనులకు సంబంధించిన నివేదికలను అధికారులు సమావేశంలో సమర్పించారు. పనుల స్థితిగతులు, తదుపరి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి సీతక్క అధికారులతో చర్చించారు.

# ఆదిలాబాద్‌లో శిశువులు, గర్భిణుల మరణాలపై అధ్యయన కమిటీ

ఏడుగురు సభ్యులతో ఏర్పాటు చేసిన తెలంగాణ రక్షణ సేన

క్షేత్రస్థాయిలో వైద్య సేవలు, మరణాలకు కారణాలపై సమగ్ర అధ్యయనం

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (వార్తా వేదిక సూర్య):

ఆదిలాబాద్ జిల్లా, ఉట్నూర్ ఏజెన్సీలో పసిపిల్లలు, గర్భిణుల మరణాలు, వైద్య సేవల పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఏడుగురు సభ్యులతో అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లాలో కమిటీ పర్యటించి క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, నవజాత శిశువులు, గర్భిణుల మరణాలకు కారణాలు, ఐటీడీఏ అందిస్తున్న సేవలు, లోటుపాట్లపై సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆమె ఆదేశించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ప్రత్యేక నియోనాటల్ కేర్ యూనిట్ (ఎస్ఎన్‌సీయూ)లో ఏసీ పేలి ఐదుగురు నవజాత శిశువులు మృతి చెందిన ఘటనపై కవిత స్పందించారు. రిమ్స్‌ను సందర్శించి అగ్నిప్రమాదం జరిగిన ఎస్ఎన్‌సీయూను పరిశీలించారు. మృతుల కుటుంబాలకు అండగా నిలిచారు. చిన్నారుల మరణాలకు దారితీసిన కారణాలను వెలికితీయడంతో పాటు రిమ్స్‌లో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, వైద్యులు, పూర్తిస్థాయి వైద్య సేవలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు పార్టీ తరపున అధ్యయన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కవిత ప్రకటించారు. కమిటీ సభ్యులు ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించి శిశువులు, గర్భిణుల మరణాలతో పాటు వైద్య సేవలకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించాలని సూచించారు.

**కమిటీలో సభ్యులు**

ఆర్వీఆర్ ప్రసాద్, ఇరిగిజ్జ మురళీకృష్ణ, ఎంఏ అశ్వక్, డాక్టర్ చంద్ర ప్రకాష్, డాక్టర్ సనీత్ కుమార్, పగిడాల శ్రావణి, హాలీమా బేగం కమిటీలో సభ్యులుగా ఉన్నారు. కమిటీ క్షేత్రస్థాయిలో అధ్యయనం పూర్తిచేసిన అనంతరం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు చేసిన కమిటీతో పాటు ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని కవిత ఆదేశించారు.

# భూసేకరణలో దళారుల చేతిలో మోసపోవద్దు

ఎక్కువ నష్టపరిహారం ఇప్పిస్తామంటూ మోసం చేసే మధ్యవర్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నేరుగా నష్టపరిహారం చెల్లింపు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, సెప్టెంబర్ 25 (వార్త వేదిక సూర్య):

పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, ఎన్టీపీసి, సింగరేణి, రాజాపూర్ ప్రాంతాలలో జరుగుతున్న భూసేకరణతో పాటు, జాతీయ రహదారులు, రైల్వే మార్గాల విస్తరణ నిమిత్తం జరుగుతున్న భూసేకరణ ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నేరుగా బాధితులకే నష్టపరిహారం అందుతుందని, ఎవరైనా మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రామగుండం, ఎన్టీపీసి, సింగరేణి, రాజాపూర్ ప్రాంతాలలో సింగరేణి సంస్థకు సంబంధించిన భూసేకరణ జరుగుతుండగా, జిల్లాలో వివిధ ప్రాంతాలలో కొత్త జాతీయ రహదారులు, రైల్వే మార్గాల నిర్మాణం కోసం భూములు సేకరిస్తుండగా, కొంతమంది దళారులు, మధ్యవర్తులు ప్రవేశించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ నష్టపరిహారం ఇప్పిస్తామని నమ్మిస్తూ అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. భూమి కోల్పోతున్న బాధితులు ఎవరూ ఇలాంటి దళారులు, మధ్యవర్తుల మాయ మాటలను నమ్మి మోసపోవద్దని, ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రావాల్సిన నష్టపరిహారాన్ని ప్రభుత్వ అధికారులే నేరుగా బాధితులకు తెలియజేసి అందజేస్తారని, పరిశ్రమలు, సింగరేణితో పాటు నేషనల్ హైవేస్, రైల్వే భూసేకరణ విషయాలలోనూ మధ్యవర్తులు ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా, మోసపూరితంగా వ్యవహరించినా వెంటనే సంబంధిత అధికారులకు, పోలీసులకు సమాచారం అందించాలని, అనధికార వ్యక్తులను నమ్మి మోసపోవద్దు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# రంగారెడ్డి



## బాలాపూర్ గణేష్ లడ్డూ రికార్డు ధర..

### రూ. 39 లక్షలకు దక్కించుకున్న సామ ప్రణీత్ రెడ్డి!

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 25 ( వార్త వేదిక సూర్య ) :



తెలంగాణ వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో అత్యంత ప్రత్యేక ఆకర్షణగా, భక్తుల విశ్వాసానికి కేంద్రబిందువుగా నిలిచే ప్రసిద్ధ బాలాపూర్ గణేష్ లడ్డూ వేలంపాట శుక్రవారం ఎంతో కోలాహలంగా, వేడుకగా ముగిసింది. స్థానిక భక్తులు, ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన జనసందోహం నడుమ నిర్వహించిన ఈ వేలంపాటలో అర్బన్ (గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత సామ ప్రణీత్ రెడ్డి అత్యధికంగా రూ. 39 లక్షలకు పాట పాడి లడ్డూను కైవసం చేసుకున్నారు. ?లడ్డూ వేలం ప్రారంభమైన క్షణం నుంచే భక్తులు ఎంతో ఉత్సాహంగా పోటీ పడ్డారు. పోటాపోటీగా సాగిన ఈ వేలంలో సామ ప్రణీత్ రెడ్డి రూ. 39 లక్షలు పలకడంతో ప్రాంగణమంతా "గణపతి బప్పా మోరియా" స్మరణలతో మారుమోగిపోయింది. స్వామివారి ప్రసాదమైన ఈ లడ్డూను దక్కించుకోవడం తన పూర్వజన్మ సుకృతమని, కుటుంబానికి, వ్యాపారానికి లంబోదరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా ప్రణీత్ రెడ్డి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.?విఘ్ననాథుని నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలు, విశ్వాసంతో పాటు సమాజంలో సేవా స్ఫూర్తిని నింపేలా విజయవంతంగా కొనసాగడం ఎంతో సంతృప్తినిచ్చిందని ఉత్సవ నిర్వాహకులు వ్యాఖ్యానించారు. దశాబ్దాలుగా ఎంతో వైభవంగా సాగుతున్న ఈ బాలాపూర్ లడ్డూ వేలంపాట మరోసారి భక్తుల సమైక్యతకు, భక్తిభావానికి, సేవా దృక్పథానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచిందని కమిటీ సభ్యులు కొనియాడారు. అనంతరం విజేత సామ ప్రణీత్ రెడ్డిని ఉత్సవ సమితి సభ్యులు ఘనంగా సత్కరించి, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

### క్రీడలతో శారీరక దృఢత్వం- క్రమశిక్షణ పెంపొందుతుంది

### మాజీ సర్పంచ్ లింగారెడ్డి

మంథని, సెప్టెంబర్-25 (వార్త వేదిక సూర్య )



విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వారిని క్రీడల వైపు ప్రోత్సహించేందుకు శుక్రవారం మంథని మండలం ఆరెంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచ్ లింగారెడ్డి క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈదులపల్లి నరసింహారావు చేసిన విజ్ఞప్తికి స్పందించిన లింగారెడ్డి విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను అందించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు కూడా సమయం కేటాయించాలని సూచించారు. క్రీడలు, వ్యాయామం విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని తెలిపారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, జట్టుగా పనిచేసే లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తిని పెంచితే భవిష్యత్తులో వారు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన క్రీడను ఎంచుకుని నిరంతర సాధన చేయాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆరెంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ బృందం విద్యార్థుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కొంతకాలంగా పలు వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తుండటం అభినందనీయమని లింగారెడ్డి అన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి పాఠశాల అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం భవిష్యత్తులోనూ కొనసాగిస్తానని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈదులపల్లి నరసింహారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ జె. రామస్వామి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ టి. ప్రవంతి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మల్లయ్య పాల్గొన్నారు. ఉపాధ్యాయులు గియాజుద్దీన్, సువర్ణ, మమత, పద్మజ, శ్రీలత, శ్రీవాణి, సహేందర్‌తో పాటు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల క్రీడా ప్రతిభ ప్రోత్సహించే ఉద్దేశంతో క్రీడా దుస్తులను అందించిన మాజీ సర్పంచ్ లింగారెడ్డికి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల విద్యార్థుల కోసం ముందుకు వచ్చి క్రీడా దుస్తులు అందించడంతో పట్ల గ్రామస్తులు లింగారెడ్డిని అభినందించారు.

# సహకార సంఘ సభ్యుల ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యత



### మాజీ సెక్రటరీ మామిడాల అశోక్ కుమార్ మృతికి సంతాపం

### సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని, సెప్టెంబర్ -25 ( వార్త వేదిక సూర్య )

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యుల ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యతనిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి.,మంథని కార్యాలయంలో 89 సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ సభ్యులు, రైతులకు అవసరమైన సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు. సహకార సంఘం ద్వారా రైతులకు పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, ఎరువులు, ధాన్యం కొనుగోలు వంటి వివిధ సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు సకాలంలో అవసరమైన సహకారం అందిస్తూ, సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సహకార సంఘం అభివృద్ధి చెందితే సభ్యులు, రైతులకు మరిన్ని ప్రయోజనాలు అందే అవకాశం ఉంటుందని, అందుకు పాలకవర్గం, సిబ్బంది, సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సంఘం ద్వారా గత రబీ సీజన్ లో ఎక్కడ లేని విధంగా అత్యధికంగా 36 కేంద్రాలు నిర్వహించి 5,05,585 క్వింటాల్ల ధాన్యం కొనుగోలు చేసి జిల్లాలో, రాష్ట్రంలో ప్రథమ స్థానం లో నిలిచామని అన్నారు. అంతే కాకుండా ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్, సహకార అధికారి సహకారం తో గుంజపడుగు శివారు లో రూ. 3.40 కోట్లతో పిఎం కుసుమ్ ద్వారా సౌర విద్యుత్ ను ప్రోత్సహించేందుకు సోలార్ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు. తద్వారా సంఘానికి రూ. 51 లక్షల ఆదాయం సమకూరనుందని అన్నారు. ఈ సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీలు, గోనె సంచుల సమస్య రాకుండా తగు చర్యలు చేపడుతున్నామని, ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లల కు తరించేలా తగు పకడ్బంది ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో పూర్తి జవాబుదారి తనంగా వ్యవహరిస్తామని, రైతుల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపడుతామని అన్నారు. గత సీజన్ లో జరిగిన ఇబ్బందులు మళ్ళి పునరావృతం కాకుండా చూసుకుంటామని అన్నారు. ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో రైతుల కు ధాన్యం లో ఎలాంటి కోతలు లేకుండా కొనుగోళ్ళు చేపడుతున్నామని అన్నారు. టీజీఈఆర్సి సలహాదారు శశి భూషణ్ కాచే మాట్లాడుతూ స్వాతంత్ర్య, సహకార ఉద్యమ కాలంలో కొంత మంది వ్యక్తులు తమ ఆస్తులు, డబ్బులు దారాదత్తం చేసి సంస్థలను కాపాడుకున్నారని అన్నారు. కరీంనగర్ జిల్లాలో మెట్ పల్లి, వావిలాల చేనేత సహకార సంఘాలు కాల గమనం లో నిర్వహణ లోపాల మూలంగా నిర్వీర్యం అయ్యాయని అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి లాంటి వారు చేపట్టిన రుణ మాఫి లాంటి సంస్కరణల వల్ల రైతుల రుణాలు మాఫీ అయ్యాయని, సకాలం లో రుణాలు చెల్లించిన వారికి రూ. 5 వేల ఇన్సెంటివ్ అందిచారని గుర్తు చేశారు. తద్వారా రైతులకు ఆర్థిక భరోసా అందటం తో పాటు సంఘాలు ఆర్థికంగా నిలదొక్కు గలిగాయని అన్నారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య సంఘ జమ ఖర్చులు పట్టిక చదివి వినిపించారు. అలాగే సభ్యులు లేవనెత్తిన పలు అంశాలకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సమాధానాలు ఇచ్చారు. ముందుగా సంఘ మాజీ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ అకాల మృతి కి సంతాప సూచకంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. ఈ సమావేశంలో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిముర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి-మొండయ్య, ఉడుత మాధవి -- పర్వతాల్ యాదవ్, దేవల్ల విజయ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, సర్పంచులు తోటపల్లి పోచయ్య, సంగెం సరోజన- గట్టయ్య, న్యాతరి లతా-శ్రీనివాస్, గుమ్మడి సమ్మయ్య, సంధ్య-భానేష్, జాడి రామస్వామి, మాజీ ఎంపిపి కొండ శంకర్, సంఘ మాజీ డైరెక్టర్ ఇనుముల సతీష్, నాయకులు బెజ్జంకి డిగంబర్, వేల్పుల గట్టయ్య, తిరుపతి, సబ్బని సంతోష్, పెద్ద సంఖ్యలో సభ్యులు, రైతులు,సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల తరలింపు చారిత్రక తప్పిదం

### ప్రాణత్యాగానికైనా సిద్ధం..

### ఉధృత పోరాటం చేస్తాం

### విద్యార్థి యువత వ్యవస్థాపకులు కొండేల మారుతి




మంథని, సెప్టెంబర్ -25 ( వార్త వేదిక సూర్య )

ఎన్నో పోరాటాలు, ఆందోళనల ఫలితంగా సాధించుకున్న మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తరలించడం చారిత్రక తప్పిదమని, ఇది విద్యాభివృద్ధిలో తిరోగమన చర్య అని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకులు కొండేల మారుతి అన్నారు. శుక్రవారం మంథని డివిజన్ డబ్ల్యుజే ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కళాశాల ఆవిర్భావం, అభివృద్ధి ప్రస్థానం, తరలింపు వల్ల కలిగే నష్టాలను వివరించారు.

పోరాటాల ఫలితంగా కళాశాల ఆవిర్భావం

1979లో అప్పటి విద్యార్థులు, యువత రెండేళ్లపాటు చేసిన పోరాటాల ఫలితంగా మంథనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటైందని మారుతి గుర్తుచేశారు. వంద రోజుల నిరాహార దీక్షలు, నిరసన ప్రదర్శనలు, విద్యా తరగతుల బహిష్కరణ వంటి ఉద్యమాల ద్వారా కళాశాల సాధించుకున్నారని తెలిపారు. ప్రజల చిరకాల వాంఛగా ఏర్పాటైన ఈ కళాశాల 1981 నవంబర్ 16న ప్రారంభమైందన్నారు.

**వసతుల కోసం ఎన్నో అవస్థలు**

కళాశాల తొలినాళ్లలో జూనియర్ కళాశాలలో తరగతులు నిర్వహించడంతో గదుల కొరత, ఇతర సమస్యలు ఎదురయ్యాయని తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలోనూ ఇబ్బందులు తలెత్తి వివాదాలకు దారితీశాయని పేర్కొన్నారు. 1983లో వచ్చిన భారీ వరదల నేపథ్యంలో కళాశాల వసతుల దుస్థితిని అప్పటి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వరద బాధితుల పునరావాస కేంద్రం కోసం నిర్మించిన గదులను కళాశాల వినియోగించుకునే అవకాశం కల్పించారని వివరించారు. ఆ భవనాల్లో సుమారు 33 ఏళ్లపాటు కళాశాల కొనసాగిందన్నారు.

**సొంత భవనంలో కొనసాగుతున్న కళాశాల**

2012లో మంథని నుంచి మల్లెపల్లి శివారులోని సొంత భూమిలో నిర్మించిన భవనాల్లో కళాశాల కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని మారుతి తెలిపారు. నాక్ బృందం కళాశాలకు బి గ్రేడ్ గుర్తింపు ఇచ్చిందని, అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని సిఫార్సు చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. రెండు విడతలుగా గ్రీన్ క్లియరెన్స్‌కు సంబంధించిన అంశాలను కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.

**పీజీ కళాశాల ఏర్పాటు హామీ ఏమైంది?**

మంథని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రస్తుత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కళాశాలను సందర్శించిన సందర్భంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే డిగ్రీ కళాశాలతోపాటు పీజీ కళాశాలను కూడా ఏర్పాటు చేస్తామని బహిరంగంగా హామీ ఇచ్చిన విషయాన్ని మారుతి గుర్తుచేశారు. కళాశాలను మరింత అభివృద్ధి చేయాల్సిన సమయంలో తరలింపు నిర్ణయం తీసుకోవడం విద్యాభిమానులను కలవరపెడుతోందన్నారు.

కళాశాల జల్సా రాయుళ్లకు అడ్డాగా మారే ప్రమాదం

డిగ్రీ కళాశాలను తరలిస్తే ప్రస్తుతం ఉన్న క్యాంపస్‌లో అసాంఘిక కార్యకలాపాలు పెరిగి, జల్సారాయుళ్లకు అడ్డాగా మారే ప్రమాదం ఉందని మారుతి ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల పోరాటాల ఫలితంగా ఏర్పడిన విద్యాసంస్థను తరలించడం సమంజసం కాదని పేర్కొన్నారు.

సంరక్షణ మండలి ఏర్పాటు

కళాశాల తరలింపును అడ్డుకునేందుకు గతంలో చేసిన పోరాటాలకంటే పదింతల తీవ్రతతో ఉద్యమిస్తామని మారుతి హెచ్చరించారు. అవసరమైతే ప్రాణత్యాగానికైనా వెనుకాడకుండా అవిశ్రాంతంగా పోరాడతామని ప్రకటించారు. కళాశాల పరిరక్షణ కోసం విద్యాభిమానులతో కలిసి సత్వరమే డిగ్రీ కళాశాల సంరక్షణ మండలిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాజకీయాలకు తావులేని విధివిధానాలతో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని కళాశాల పరిరక్షణకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 25(వార్త వేదిక సూర్య)



గణేష్ నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్‌లోని మారుతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మారుతి యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్ కర్నాటి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ వార్డు మెంబర్ మంద జగన్, అడిక్మెట్ కాంటెస్ట్ కార్పొరేటర్ అనూష పెరమాండ్ల హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతికింది మల్లేష్, ఒగ్గు శ్రీధర్, తిరుమల రవి, తిరుమల సంతోష్, దిండిగల్ శ్రీకాంత్, తౌటం సతీష్, చింతకింది సాయి కిరణ్, కరుణాకర్, మధు, శెట్టి సాయి, కృష్ణ, మనోజ్, సాయి కిరణ్, ఆదిత్య, నిఖిల్, అఖిల్, అవినాష్, శ్యామల శివకుమార్, బంటి, రోహిత్, శ్రీనాథ్, శ్రీకాంత్, ఆమంచ బ్రహ్మ సాయి, కందకట్ల రోహిత్, సంతోష్, దీపక్, పులి శివకుమార్, ఆశిష్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.



## పండిత్ థీన్ దయాల్ ఉపాధ్యాయ 110 వ జయంతి వేడుకలు

### బిజెపి పట్టణ అధ్యక్షులు సబ్బాని సంతోష్

మంథని, సెప్టెంబర్ -25 ( వార్త వేదిక సూర్య )

హిందూ రాష్ట్ర భావనకు బలమైన పునాది వేసిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి 110వ జయంతిని మంథని పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యకర్తల బృందం ఘనంగా నిర్వహించడం జరిగింది. సాధారణ కుటుంబంలో జన్మించి దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసి ఏకాత్మత మానవతావాదం ద్వారా భారతీయ ఆలోచన విధానానికి ప్రత్యేకమైన దిశను చూపించిన దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఈనాటి మంథని యువత ముందుకు సాగాలని భారతీయ జనతా పార్టీ పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్, అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్చార్జ్ వొజ్జలమురళీకృష్ణ, సీనియర్ నాయకులు నార మల్ల కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, నాయకులు చంద్రయ్య , కోరబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ సేన యూత్ అసోసియేషన్ చిలుకూరులో గణనాథులు లడ్డూ ధర.. రూ. 99500 కు కైవసం చేసుకున్న నాలం ఆంజనేయులు

### 60,000కు చిన్న లడ్డు కైవసం చేసుకున్న ఊరడి రాజు

### గణనాథుడి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలి

మొయినాబాద్ , సెప్టెంబర్ 25 ( వార్త వేదిక సూర్య ) :



చిలుకూరులో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అత్యంత ప్రత్యేక ఆకర్షణగా, భక్తుల 11 రోజులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన గణేష్ లడ్డూ వేలంపాట గురువారం ఎంతో కోలాహలంగా, వేడుకగా ముగిసింది. స్థానిక భక్తులు, ప్రజలతో పాటు వివిధ గల్లీల నుంచి తరలివచ్చిన జనసందోహం నడుమ నిర్వహించిన ఈవేలంపాటలోచిలుకూరులో గణనాథులు లడ్డూ ధర.. రూ. 99500 కు కైవసం చేసుకున్న నాలం ఆంజనేయులు ,60,000కు చిన్న లడ్డు కైవసం చేసుకున్న ఊరడి రాజు, పాట పాడి లడ్డూను కైవసం చేసుకున్నారు. ?లడ్డూ వేలం ప్రారంభమైన క్షణం నుంచే భక్తులు ఎంతో ఉత్సాహంగా పోటీ పడ్డారు. పోటాపోటీగా సాగిన ఈ వేలంలో చిలుకూరులో గణనాథులు లడ్డూ ధర.. రూ. 99500 కు కైవసం చేసుకున్న నాలం ఆంజనేయులు

60,000కు చిన్న లడ్డు కైవసం చేసుకున్న ఊరడి రాజు పలకడంతో ప్రాంగణమంతా "గణపతి బప్పా మోరియా" స్మరణలతో మారుమోగిపోయింది. స్వామివారి ప్రసాదమైన ఈ లడ్డూను దక్కించుకోవడం తన పూర్వజన్మ సుకృతమని, వారు కుటుంబ సభ్యులకు , వ్యాపారానికి లంబోదరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా లడ్డు కైవసం చేసుకున్న వారు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.?విఘ్ననాథుని నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలు, విశ్వాసంతో పాటు సమాజంలో సేవా స్ఫూర్తిని నింపేలా విజయవంతంగా కొనసాగడం ఎంతో సంతృప్తినిచ్చిందని ఉత్సవ నిర్వాహకులు వ్యాఖ్యానించారు. కొన్ని సంవత్సరాలుగా

ఎంతో వైభవంగా సాగుతున్న లడ్డూ వేలంపాట మరోసారి భక్తుల సమైక్యతకు, భక్తిభావానికి, సేవా దృక్పథానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచిందని కమిటీ సభ్యులు కొనియాడారు. అనంతరం ఉత్సవ సమితి సభ్యులు ఘనంగా సత్కరించి, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

## పోటీపడి లడ్డూలను కైవసం చేసుకున్న భక్తులు: రూ. 5 లక్షలకు రవి కిషోర్, రూ. 1 లక్షకు సోమ సందీప్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 25 ( వార్త వేదిక సూర్య ) :





బాబుల్ రెడ్డి నగర్‌లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణేశ్ లడ్డూ వేలంపాట భక్తుల ఉత్సాహంతో కోలాహలంగా సాగింది. ?ఈ వేలంపాటలో బీఆర్ఎన్ కా మహారాజ్ 101 కిలోల భారీ గణేశ్ లడ్డూను దుర్గ టిఫిన్ సెంటర్ అధినేత రవి కిషోర్ రూ. 5 లక్షలకు దక్కించుకున్నారు. అలాగే 21 కిలోల గణేశ్ లడ్డూను సోమ సందీప్ రూ. 1 లక్షకు దక్కించుకోవడం విశేషం. భక్తులు పోటాపోటీగా పాల్గొనడంతో వేలంపాట ప్రాంతమంతా ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ?ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... గణేశ్ లడ్డూ వేలం భక్తి, ఐక్యతతో పాటు సేవా స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిందని తెలిపారు.



# నాగర్‌కర్నూల్



## ఎస్ జి ఎఫ్ ఐ ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ జట్ల ఎంపిక

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 25 (వార్తా వేదిక సూర్య )

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కట్టంగూర్ మండలంలోని చెరువు అన్నారం హై స్కూల్ గ్రౌండ్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందాల రమ సారథ్యంలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 14,17 బాల,బాలికల హ్యాండ్ బాల్ సెలక్షన్స్ కి ముఖ్య అతిథులుగా నల్లగొండ జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, చెరువు అన్నారం గ్రామ సర్పంచ్ చిలుముల సైదులు పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శరీర దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని క్రీడాకారులు అందరు కూడా చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని వారు క్రీడాకారులకు సూచించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి 400 మంది హ్యాండ్ బాల్ క్రీడల్లో పాల్గొన్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతకాయల పుల్లయ్య తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జరిగే హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ లలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డివిజన్ నకిరేకల్ నియోజకవర్గ క్రీడల కన్వీనర్లు తాళ్ల శ్రీనివాస్, నంద్యాల రాజశేఖర్ రెడ్డి, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు రఘువీర్ సింగ్ కవిత జ్యోతి, లక్ష్మి,రాజ్యలక్ష్మి, శ్రీనివాస్ రావు, యాదయ్య, కేశనాగులు, రవీందర్,వెంకన్న, చైతన్య కుమార్,ఉస్మాన్ , కృష్ణారెడ్డి, క్రాంతి కుమార్, జగదీష్ , సిద్దు, పాఠశాల ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాస్, కోటిలింగం, నరహరి, నగేష్, లింగయ్య, సంపత్ కుమార్, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు మహేష్, అంజి, సందీప్, నరేష్, నందిని, రామకృష్ణ, ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛతయే సామాజిక బాధ్యత..

### ప్రజలకు అవగాహన కల్పించిన ఎఫ్‌సీఐ సిబ్బంది

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 25 (వార్తా వేదిక సూర్య )




“ స్వచ్ఛతలో భాగస్వామ్యం -- స్వచ్ఛ భారత్, వికసిత భారత్ ” అనే సందేశంతో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవా --2026 లో భాగంగా భారత ఆహార సంస్థ నల్గొండ సిబ్బంది శుక్రవారం పెద్దబండ ప్రాంతంలో ఇంటింటా స్వచ్ఛత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌సీఐ సిబ్బంది పెద్దబండలోని పలు ఇళ్లను సందర్శించి స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, తడి--పొడి చెత్తను ప్రత్యేకంగా సేకరించడం, వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన

మరియు ఆరోగ్యకరమైన పరిసరాలను నిర్మించవచ్చని , తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడవచ్చని ఈ సందర్భంగా స్థానికులకు సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఐ ఉద్యోగులు బాబీ నాయక్, సునీత, ప్రదీప్, శ్రీకాంత్ రెడ్డి, అరుణ్, శివ, సరిత, రాంబాబు, దివ్య, దీప్తి, రాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు క్రాంతి, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తులు

సెప్టెంబర్ 25వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



వనపర్తి జిల్లాలో భూ భారతి పెండింగ్ దరఖాస్తులను ఈ వారాంతంలోగా వీలైనన్ని ఎక్కువ పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి వెబెక్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. భూముల రీ-సర్వే ప్రక్రియను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. రీ-సర్వేపై తహసీల్దార్లకు పూర్తి అవగాహన ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## దివంగత లక్ష్మారెడ్డికి ఎమ్మెల్యే నివాళులు

సెప్టెంబర్ 25వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి దివంగత లక్ష్మారెడ్డి చిత్రపటానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. శుక్రవారం సింగోటంలోని వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. లక్ష్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

### నల్లగొండ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులుగా కర్నాటి రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నిక



నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 25 (వార్తా వేదిక సూర్య )

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నల్లగొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు గా కర్నాటి రాజేష్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. నల్లగొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎన్నికైన కర్నాటి రాజేష్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబంధించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు. మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. నా నియామకానికి సహకారం అందించిన జిల్లా అధ్యక్షులు సిద్ధం వెంకన్నకి రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ ఓటర్ నమోదులో యూత్ కాంగ్రెస్ చురుగ్గా పాల్గొనాలి

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపు

సూర్యాపేట బ్యూరో సెప్టెంబర్ 25:( వార్త వేదిక సూర్య)



ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు చురుగ్గా పాల్గొని అత్యధిక సంఖ్యలో పట్టభద్రుల ఓటర్లను నమోదు చేయించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపునిచ్చారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర సహాయ ఇన్‌చార్జ్ భవ్యతో కలిసి రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను యూత్ కాంగ్రెస్ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ప్రారంభం నుంచి పోలింగ్ వరకు ప్రతి దశలో అప్రమత్తంగా ఉంటూ, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడి ఓటును నమోదు చేయించేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలన్నారు.

అధికారంలో ఉన్న సమయంలో పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేల సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టి నియామకాలు కొనసాగిస్తోందని తెలిపారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మళ్లీ గెలిచేందుకు బీఆర్ఎస్ పార్టీ అడ్డగోలు హామీలతో పట్టభద్రులను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోందని, అయితే పట్టభద్రులు గత పాలనను దృష్టిలో ఉంచుకుని తగిన సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకుని ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలం, ప్రతి పట్టభద్రుడి వరకు యూత్ కాంగ్రెస్ శ్రేణులు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, ఎన్నికల వరకు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి యూత్ కాంగ్రెస్ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ గూడూరు నిఖిల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ వెలిమినేటి సురేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జోహార్, టీపీసీసీ సెక్రటరీ నవీన్ ఆచారి, శక్తి సూపర్ షీ కొత్త విద్య రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్య రెడ్డి, కందుకూరి అంబేద్కర్, నియోజకవర్గాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వేంకల్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం, వివో భవనం నిర్మాణం



### రీ సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పెంట్లవెల్లి మండలం వేంకల్ మల్లేశ్వరం గ్రామంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పర్యటించి పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ముందుగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కేంద్రంలో చిన్నారులకు అందుతున్న సేవలు, మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, ప్రీ-స్కూల్ విద్య వంటి సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్ర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చిన్నారులకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రానికి సొంత భవనం మంజూరు చేయాలని గ్రామస్తులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లకు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి అంగన్వాడి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ప్రతిపాదనలను పంపాలని కలెక్టర్ సందర్భంగా అధికారులకు సూచించారు.

అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న వివో భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల ప్రస్తుత పురోగతి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు స్లాబ్ లేవల్ వరకు పూర్తయిన భవన నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు.

భవన నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్మాణంలో ఉపయోగించే మెటీరియల్ నాణ్యతను పరిశీలించాలని, పనులను పర్యవేక్షిస్తూ నిర్దేశిత ప్రమాణాల మేరకు నిర్మాణం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ భవనాల నిర్మాణంలో నాణ్యతతో పాటు పనుల వేగానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

అనంతరం వేంకల్ గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రీ సర్వే పనుల పురోగతి, ఇప్పటివరకు చేపట్టిన సర్వే వివరాలు, భూములకు సంబంధించిన రికార్డుల పరిశీలన తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా, తప్పులు లేకుండా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి అవసరమైన సమాచారం అందిస్తూ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని, ప్రభుత్వ, అటవీ భూములతో పాటు ప్రజల పట్టా భూముల వివరాల నమోదు, హద్దుల నిర్ధారణ తదితర అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని, రీ సర్వే పూర్తయిన అనంతరం భూ రికార్డులు మరింత స్పష్టంగా, కచ్చితంగా ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ, మౌలిక వసతుల పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, జిల్లా సర్వేయర్ గిరిధర్,పెంట్లవెల్లి తాహసిల్దార్, గ్రామ సర్పంచ్, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



## కరెంటు కోతలను నివారించాలి

గట్టుప్పల.సెప్టెంబర్ 25.వార్త వేదిక సూర్య:

మండల కేంద్రంలో సబ్ స్టేషన్ దగ్గర గట్టుప్పల్ మండల వ్యాప్తంగా వోల్టేజ్ సమస్య కరెంటు కోతలను నివారించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేపట్టిన అనంతరం సబ్ స్టేషన్ అధికారికి వినతిపత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎలాంటి విద్యుత్ కోతలు లేకుండా చేయాలని లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చాపల మారయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కర్నాటి సుధాకర్, నాయకులు ముస్కు బుచ్చిరెడ్డి,అచ్చిని శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, కర్నాటి వెంకటేశం, బోయపల్లి పుల్లయ్య, బండారు కృష్ణయ్య, ఖమ్మం రాములు, బొబ్బలి చంద్రయ్య, పసుపుల చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయుల కు ఘన సన్మానం

సూర్యాపేట బ్యూరో అనంతగిరి సెప్టెంబర్ 25:( వార్త వేదిక సూర్య)



గురుపూజోత్సవం సందర్భంగా అనంతగిరి మండలానికి సంబంధించి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు 13 మందికి,జిల్లా స్థాయి అవార్డు పొందిన ఇద్దరికీ శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రంలో సన్మాన కార్యక్రమము మండల విద్యాశాఖ అధికారి తల్లాడ శ్రీనివాసరావు అధ్యక్షత నిర్వహించారు .ముఖ్యఅతిథిగా అనంతగిరి మండల తహసిల్దార్ కమలాకర్ పాల్గొని మాట్లాడుతూ మన మండలం నుండి జిల్లా స్థాయికి ఇద్దరు ఎంపిక కావడం 13 మంది మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక కావడం చాలా గొప్ప విషయము అనీ, వచ్చే విద్యా సంవత్సరం కూడా కనీసము 15 నుండి 20 శాతం విద్యార్థుల నమోదును పెంచాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పురుషోత్తం, లక్ష్మీ నరసయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలీమా, సుజాత, వెంకటేశ్వర్లు మరియు యుటిఎఫ్ మండల అధ్యక్షులు మండవ ఉపేందర్ , పి ఆర్ టి యు మండల అధ్యక్షులు జహీర్, ఎస్ టి యు మండలాధ్యక్షుడు ఖాసిం, టీజీ యూఎస్ మండల అధ్యక్షుడు భూక్య వెంకటేశ్వర్లు, రిసోర్స్ పర్సన్ లు రంగయ్య, నాంచారయ్య ,శేఖర్ నాగేందర్ రెడ్డి , ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## లైసెన్సులు రెన్యూవల్తో సంబందం లేకుండా పెన్షన్లు మంజూరు చేయాలి

### - గీత పనివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ కోటయ్య.

సూర్యాపేట బ్యూరో చిలుకూరు సెప్టెంబర్ 25:( వార్త వేదిక సూర్య)



ప్రభుత్వం వచ్చే నెలలో నూతంగా పంపిణీ చేసే గీత కార్మికుల పెన్షన్లను లైసెన్సులు రెన్యూవల్తో సంబందం లేకుండా పెన్షన్లు మంజూరు చేయాలని గీత పనివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా కోటయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన చిలుకూరులో విలేకరులతో మాట్లాడారు. టీసీఎస్, టీఎఫ్త లైసెన్సులు రెన్యూవల్లతో సంబందం లేకుండా, అలాగే ఏలాంటి లైసెన్స లేకున్నా 51ఏళ్లు నిండిన వారందరికి గీత కార్మిక పెన్షన్ మంజురు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేసిన అనాలోచిత నిర్ణయాల వల్లన గీత కార్మికులు లైసెన్సులను రెన్యూవల్ చేయించలేదని అన్నారు. దీనిని సాకుగా పెట్టి పెన్షన్లు మంజురు చేయకపోతే గీత పనివారాల సంఘం నుండి ఐక్యంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై కలెక్టర్కు విన్నవించేందుకు గీత కార్మికులు వచ్చే సోమవారం కలెక్టర్ కార్యాలయంకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

## వరద బాధిత మూడు గ్రామాల ప్రజల ఆవేదన

సూర్యాపేట బ్యూరో చిలుకూరు సెప్టెంబర్ 25:( వార్త వేదిక సూర్య)



మండల పరిధిలోని నారాయణపురం గ్రామం ఊర చెరువు అలుగుకి ఆనుకొని ఉన్న 10 ఎకరాలు భూమి కొంతమంది కబ్జా చేయడం వల్ల చిలుకూరు అంతర్గంగా నుంచి వచ్చే వరద అలుగు నుండి బయటికి వెళ్ళకుండా ఊరు వైపు దూసుకొని వస్తుంది దీనివల్ల వరద ఎక్కువ వచ్చినప్పుడు చెరువు కట్ట తెగే అవకాశం ఉంది చెరువు కట్ట తెగితే కింద ఉన్న నారాయణపురం కూచిపూడి తొగర్రాయి గ్రామాలు ముంపుకు గురవుతాయి, అని మూడు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అధికారులు ఇటీవల 10 ఎకరాల కబ్జా భూమిని రెవెన్యూ అధికారులు సర్వే చేసి వెళ్లినట్టు సమాచారం, వర్షం వచ్చినప్పుడు అధికారులు వచ్చి హడావుడి చేసి పోతారు తప్ప దీనిపై ఎటువంటి చర్యలు తీసుకొనుటలేదు మరల చెరువు కట్ట తెగిందంటే రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వల్లే నష్టం జరగవచ్చని, ప్రజలు ఆరోపిస్తున్నారు,కాబట్టి ప్రమాదం జరగకముందే అధికారులు మేలుకొని దాని పై దృష్టి పెట్టి చెరువు అలుగుకి అడ్డుగా ఉన్న కబ్జాను తొలగించాలని మూడు గ్రామాల ప్రజలు కోరుతున్నారు,

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 128
శనివారం
26 సెప్టెంబర్ 2026



## భక్తిశ్రద్ధలతో వినాయకుడి నిమజ్జనం..

### వేడుకల్లో పాల్గొన్న ఎల్పటి పిఎసిఎస్ వైస్ చైర్మన్..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 25 (వార్తా వైదిక సూర్య):

చౌడాపూర్ మండల కేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ముగిశాయి. స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, జైజైకారాలతో భక్తులు ఉత్సాహంగా నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ఉమ్మడి కులకచర్ల--చౌడాపూర్ మండలాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎల్పటి అశోక్ కుమార్ హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

నిమజ్జన శోభాయాత్రలో యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి నామస్మరణలు చేస్తూ సందడి చేశారు. దీంతో చౌడాపూర్ మండల కేంద్రం భక్తి భావంతో మార్మోగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు.

## హైందవి పార్థివ దేహానికి ఎర్ర శేఖర్ నివాళి..

### కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 25 (వార్త వేదిక సూర్య ):



జడ్చర్ల మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాలది సారిక రామ్ మోహన్ కుమార్తె పాలది హైందవి మృతి చెందిన విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించారు. హైందవి పార్థివ దేహంపై పూలమాల ఉంచి పుష్పాంజలి ఘటించిన ఎర్ర శేఖర్, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని, దుఃఖాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. హైందవి మృతి కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయస్తుల్లో విషాదాన్ని నింపింది. ఈ సందర్భంగా పలువురు ఆమెకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

## తండ్రిని హత్య చేసిన కుమారుడికి జీవిత ఖైదు..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 25 (వార్త వేదిక సూర్య ):

డబ్బుల కోసం కన్న తండ్రిపై గొడ్డలితో దాడి చేసి హత్య చేసిన కుమారుడు కవాలి నదేశ్ అలియాస్ ఆనంద్‌కు న్యాయస్థానం జీవిత ఖైదు, రూ.5 వేల జరిమానా విధించింది. 2024 సెప్టెంబర్ 19న రాజాపూర్ మండలం రాయపల్లి గ్రామంలో డబ్బుల విషయంలో తల్లిదండ్రులతో గొడవపడి నదేశ్ తన తండ్రి కవాలి నారాయణపై గొడ్డలితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన నారాయణ చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య చంద్రకళ ఫిర్యాదు మేరకు రాజాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ డి.జానకి, అభినందించారు.

## అసైన్డ్ భూముల విచారణ కమిటీలో దళిత మంత్రులకు చోటివ్వాలి

### భూ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య డిమాండ్..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 25 (వార్తా వేదిక సూర్య):

అసైన్డ్ భూముల అక్రమాలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిటీలో దళిత మంత్రులకు ప్రాతినిధ్యం కల్పించాలని భూ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. విచారణను ఐదు జిల్లాలకే పరిమితం చేయకుండా రాష్ట్రంలోని 33 జిల్లాలకు విస్తరించాలని, రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీల్లో భూ రక్షణ సమితి ప్రతినిధులకు అవకాశం కల్పించాలని కోరారు. అక్రమంగా కొనుగోలు చేసిన అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు అందించాలని, నవంబర్ 19లోగా విచారణ నివేదికను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. నవంబర్ 19న హైదరాబాద్‌లో 10 వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిద్దెపాక సిద్దులు, ప్రధాన కార్యదర్శులు సులుగురు శివశంకర్, సింగరయ్య గౌడ్, హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ, రాష్ట్ర కార్యదర్శి కొమ్ము సామెల్, యూనివర్సిటీల ఇన్‌చార్జి ఎడ్ల సంపత్, ఐటీ వింగ్ ఇన్‌చార్జి జవాజీ వెంకటేశ్వర ప్రసాద్, సోషల్ మీడియా ఇన్‌చార్జి రాజశేఖర్, మహిళా జనరల్ సెక్రటరీ కరోళ్ల అన్నమ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల నర్సింగరావు, నత్తి కోర్నెల్ పాల్గొన్నారు. అలాగే సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చౌదగారి సంజీవ్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు డప్పు బాలకిష్టయ్య, నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జులు సాయన్న, ఎర్రబోతుల కనకయ్య, జహీరాబాద్ ఇన్‌చార్జి మండపతి నాగయ్య స్వామి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు మోత్కూర్ మల్లేష్, సూర్య సత్యనారాయణ, మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మోటి రామకృష్ణారెడ్డి, నవాబుపేట మండల అధ్యక్షుడు బి.గోపాల్, యన్మన్ గండ్ల ఉపాధ్యక్షుడు రాపోలు దామోదర్, దేపల్లి ప్రధాన కార్యదర్శి కోస్గి శంకర్, కొండాపూర్ కోశాధికారి సుదర్శన్, చౌదూర్ కార్యదర్శి రాములు కొల్లూరు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, వైద్య సదుపాయాలపై ప్రత్యేక అధికారి పరిశీలన..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 25 (వార్త వేదిక సూర్య):

నవాబుపేట మండల ప్రత్యేక అధికారి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. సునీత, ఎంపీడీవో జయరాం నాయక్ తో కలిసి శుక్రవారం మండల కేంద్రంలో పర్యటించి పలు ప్రభుత్వ సంస్థలను తనిఖీ చేశారు.

నవాబుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆమె పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులను పరిశీలించారు. తరగతి గదులు, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలు, కంప్యూటర్ విద్య, మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను పరిశీలించారు.

అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ప్రత్యేక అధికారి వైద్య సేవలపై ఆరా తీశారు. రోజువారీగా ఆసుపత్రికి వచ్చే రోగుల నమోదు వివరాలను పరిశీలించి, మందుల లభ్యత, ఏమైనా మందుల కొరత ఉందా అనే విషయాలను వైద్యాధికారి, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది హాజరును కూడా పరిశీలించారు. ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా అనే అంశంపై వివరాలు సేకరించారు.



తదుపరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ )ను సందర్శించిన ఆమె విద్యార్థినులతో మాట్లాడి వసతి సౌకర్యాలు, మౌలిక వసతులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజనం నాణ్యతను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ,యం ఈ ఓ,ఎంపీవో , కేజీబీవీ ప్రత్యేక అధికారి (ఎస్ ఓ )మెడికల్ ఆఫీసర్, ఆసుపత్రి సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో సిబ్బందికి అండగా రుద్రారం సర్పంచ్



**పంచాయతీ సిబ్బందికి రేన్‌కోట్లు పంపిణీ చేసిన సర్పంచ్ కావలి రవీందర్..**

మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 25 (వార్త వేదిక సూర్య):

వర్షాకాలంలో గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య, ఇతర సేవలను నిరంతరం నిర్వహించే సిబ్బంది ఇబ్బందులు పడకుండా వారికి అవసరమైన రక్షణ సామగ్రిని అందించేందుకు రుద్రారం గ్రామ పంచాయతీ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నవాబుపేట మండలం రుద్రారం గ్రామ సర్పంచ్ కావలి రవీందర్ పంచాయతీ సిబ్బందికి రేన్‌కోట్లు పంపిణీ చేశారు.

వర్షాలు కురుస్తున్న సమయంలో గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, కాలువల శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అవసరమైన పంచాయతీ సేవలను అందించడంలో సిబ్బంది కీలకంగా పనిచేస్తుంటారు. ప్రతికూల వాతావరణాన్ని సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించే సిబ్బంది ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని రేన్‌కోట్లు అందించడం జరిగింది.

ఈ సందర్భంగా సర్పంచ్ కావలి రవీందర్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో పంచాయతీ సిబ్బంది విధులు మరింత బాధ్యతతో కూడుకున్నవని అన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని కాపాడటంలో సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. వర్షం కారణంగా సిబ్బంది విధులకు ఆటంకం కలగకుండా అవసరమైన రక్షణ సామగ్రిని అందించాలనే ఉద్దేశంతో రేన్‌కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామ పరిశుభ్రత, ప్రజారోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

వర్షాకాలంలో గ్రామంలో ఎక్కడైనా నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ సంద శేఖర్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ మనోహర్, వార్డు సభ్యులు జైపాల్ రెడ్డి, మురగని వెంకటయ్య, సుందరి, సంతోష, దూల భీమమ్మ, సంద చంద్రకళ, చందు, ఏఎంసీ డైరెక్టర్ వెంకటేష్ పాల్గొన్నారు. అలాగే గ్రామ నాయకులు కృష్ణయ్య గౌడ్, రాజశేఖర్ రెడ్డి, రవీందర్ గౌడ్, జినుకుంట యాదయ్య, సంద రమేష్తో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి వర్షాకాలంలో ఉపయోగపడే రేన్‌కోట్లు అందించడంపై సిబ్బంది సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మినీ ట్యాంక్‌బండ్ పనుల పరిశీలన



**వరసిద్ధి వినాయకుడికి ప్రత్యేక పూజలు.. పాలమూరు ఎమ్మెల్యే యెన్నం..**

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 25 (వార్త వేదిక సూర్య ):

ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా మినీ ట్యాంక్‌బండ్‌పై ముడా నిధులు రూ.1.50 కోట్లతో కొనసాగుతున్న సుందరీకరణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, సెల్ఫీ పాయింట్, బతుకమ్మ ఘాట్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం హనుమాన్‌పురలోని శ్రీ పవనపుత్ర వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన శ్రీ వరసిద్ధి వినాయకుడిని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం మహా అన్నప్రసాద వితరణను ప్రారంభించి భక్తులతో కలిసి ప్రసాదం స్వీకరించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, అధికారులు, కార్పొరేటర్లు, ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం

### పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి పాలమూరును సస్యశ్యామలం చేస్తాం: ఎమ్మెల్యే జీఎంఆర్

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 25(వార్త వేదిక సూర్య ):

రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ) అన్నారు. తీలేర్ పంప్‌హౌస్‌ను పరిశీలించిన ఆయన నీటి విడుదలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉంద్యాల పంప్‌హౌస్ నుంచి రెండు మోటార్ల ద్వారా కోయిల్‌సాగర్‌కు నీటిని విడుదల చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని నీటి పంపిణీని వారాబందీ విధానంలో ఆన్--ఆఫ్ సిస్టమ్ ద్వారా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జూరాలకు నీటి విడుదలకు సహకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు, ఇందుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి పాలమూరు రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వచ్చే ఏడాది జూన్ నాటికి కరివెన వరకు పూర్తి చేసి రైతులకు సాగునీరు



అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జీఎంఆర్ వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదని ఆయన విమర్శించారు. అప్పటి ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఉంటే ప్రాజెక్టు మరింత ముందుగానే పూర్తయ్యేదని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రభుత్వం పెండింగ్ పనులను వేగవంతం చేస్తోందని, పాలమూరు రైతుల సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే జిల్లాను సస్యశ్యామలం చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

## రాజకీయ విమర్శలు హుందాగా ఉండాలి..



### మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 25(వార్త వేదిక సూర్య ):

రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలు, అసభ్యకర వ్యాఖ్యలు చేయడం సరికాదని మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని ఉద్దేశించి టీడీపీ నేత చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే సందర్భంలో హుందాతనం, సంయమనం పాటించాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమేనని, అయితే విమర్శలు విధానాలు, ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై ఉండాలే తప్ప వ్యక్తిగత విషయాలను ప్రస్తావిస్తూ దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సమాజానికి మంచి సందేశం ఇవ్వదన్నారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన రాజకీయ నాయకులు తమ మాటతీరు, ప్రవర్తన విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని లక్ష్మారెడ్డి సూచించారు. రాజకీయ విమర్శలు నిర్మాణాత్మకంగా, అర్థవంతంగా ఉంటే ప్రజలకు ఉపయోగకరమైన చర్చకు దారితీస్తాయని పేర్కొన్నారు. పరస్పర గౌరవాన్ని కాపాడుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేయాలని ఆయన కోరారు.



# మహబూబ్‌నగర్



## ప్రభుత్వ రంగ బ్యాంకులపై కేంద్ర ప్రభుత్వ దాడులను వ్యతిరేకిద్దాం

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా

దేశవ్యాప్తంగా యు ఎఫ్ బి యూ సెప్టెంబర్ 28 29 30 తేదీలలో నిర్ణయించిన బ్యాంకు ఉద్యోగుల అధికారుల సమ్మెకు సిఐటియు సంపూర్ణమందు తెలియజేస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ తెలిపారు సమ్మెకు మద్దతుగా గురువారం అన్ని ప్రభుత్వ బ్యాంకులలో కరపత్రాలు పంపిణీ చేసి మద్దతు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారానికి ఐదు రోజుల పని దినాన్ని అమలు చేయాలని పి.ఎల్.ఐ పథక అమలులో ఏకపక్ష ధోరణిని వ్యతిరేకిస్తూ 12 డిమాండ్లతో ఈ సమ్మె నిర్వహిస్తున్నారని తెలిపారు ప్రభుత్వ రంగ బ్యాంకులపై కేంద్ర ప్రభుత్వ దారులను వ్యతిరేకించాలని ఆర్థిక మంత్రి 2026 కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెడితూ వికాసిత భారత్ సాధించడానికి బ్యాంకింగ్ రంగం ఎలా ఉండాల సమీక్షించడం కోసం ఉన్నత స్థాయి కమిటీని నియమించాలని ప్రతిపాదించారు 1991 తర్వాత ఎన్ని కమిటీలు వేశారో ఆ కమిటీలు ఏమి సిఫారసులు చేశాయో అవి బ్యాంకింగ్ రంగాన్ని ఎలా బలహీనపరిచాయో 30 సంవత్సరాల అనుభవంతో తెలిసిందన్నారు 60 సంవత్సరాలుగా సంవత్సరాలుగా బ్యాంకింగ్ రంగంలో అమలు చేస్తున్న ద్వైపాక్షిక ఒప్పందాల విధానాల్ని విచ్ఛిన్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను సిఐటియు ఖండిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు గుంపల్లి అశోక్ బ్యాంకు ఉద్యోగులు ఉన్నారు

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో జి. భాస్కర్ రెడ్డి..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 25 (వార్త వేదిక సూర్య ):



చిన్నచింతకుంట అల్లిపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రవి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ) సోదరుడు జి. భాస్కర్ రెడ్డి హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు. నూతన గృహంలో అడుగుపెట్టిన కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేసి, వారు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల సాకారం అవుతుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

కార్యక్రమంలో చిన్నచింతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కె. వెంకటేష్ యాదవ్, కురుమూర్తి స్వామి ఆలయ చైర్మన్ బత్తుల బలరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామోదర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక వారసత్వాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత

### జడ్చర్లలో బి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 25 (వార్త వేదిక సూర్య ):




ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్చర్లలోని బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఏ ) చరిత్ర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హెరిటేజ్ వాక్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య నేతృత్వంలో సుమారు 100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జడ్చర్ల నుంచి ప్రారంభమైన హెరిటేజ్ వాక్ గంగాపూర్ చెన్నకేశవ స్వామి ఆలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రాచీన దేవాలయాలు, చారిత్రక కట్టడాలు, వారసత్వ ప్రదేశాల విశిష్టతను విద్యార్థులు, ప్రజలకు తెలియజేయడంతో పాటు పర్యాటక ప్రాధాన్యతను పెంచేందుకు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. చారిత్రక వారసత్వ సంపదను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చరిత్ర అధ్యాపకులు డా. రాఘవేంద్ర రెడ్డి గంగాపూర్ చెన్నకేశవ స్వామి ఆలయ చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యతతో పాటు ఆలయ నిర్మాణ శైలి, ప్రాంతీయ వారసత్వ అంశాలను విద్యార్థులకు వివరించారు.

కార్యక్రమంలో అధ్యాపకులు డా. రాఘవేంద్ర రెడ్డి, కంట్రోలర్ ప్రవీణ్ కుమార్, కెప్టెన్ రాజేశ్వరి, డా. వెంకటయ్య, ఆంజనేయులు, నందకిషోర్, వెంకట్ రెడ్డి, శివుడు, రవీందర్ రెడ్డి, రాజేందర్, కార్యాలయ సిబ్బంది తిరుపతయ్య, కురుమూర్తి, శాంతికుమార్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్ మిలాప్‌లో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు సన్మానం

### ఎంపీ డీకే అరుణ చేతుల మీదుగా సన్మానం

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 25 (వార్తా వేదిక సూర్య):

సేవా సంఘ్ సంకల్ప్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం నవాబుపేట మండల కేంద్రంలోని అంగన్‌వాడీ ప్రైమరీ స్కూల్ వద్ద అంగన్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ పద్మజా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షుడు తిరుపతి, కార్పొరేటర్ మద్రి జ్యోతి, ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి, అర్జున్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు లోకిరేవ్ శ్రీను, మండల ఉపాధ్యక్షుడు విఠల్, ప్రధాన కార్యదర్శి గణేష్ చారి, కార్యదర్శి రాఘవేంద్ర చారి, కోశాధికారి రాఘవేందర్, సోషల్ మీడియా కన్వీనర్ చిర్ప నరేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రమేష్, మాజీ అధ్యక్షుడు గవిండ్ల రాజు పాల్గొన్నారు.

# నా జీవితం తుంగతుర్తి ప్రజలకే అంకితం

**- ఎమ్మెల్యే సామేల్**

**మోత్కూరు, సెప్టెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** తాను ఎక్కడున్నా ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయంగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన తుంగతుర్తి ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మోత్కూరులో విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సామేల్ మాట్లాడారు. రాజన్న గూడెంబి మోత్కూరు రోడ్డు 45 రోజులలో పూర్తి కానుందని తెలిపారు. మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, ఆ నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు త్వరలో టెండర్లను పిలిచి ప్రారంభిస్తామన్నారు. ప్రజలకు, ప్రజలు మధ్య అనుసంధానం గా వ్యవస్థగా నడవాలని, మోత్కూరు పెద్ద చెరువులో వివిధ రకాలుగా మురుగునీరు చేరి కలుషిత నీరు తయారైందని దానిని శుద్ధి చేయడానికి భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి మాట్లాడాని.....ఈ చెరువును శుద్ధి చేయుటకు నిధులు కేటాయించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గానికి నేనే బాస్ ఎమ్మెల్యే.. తుంగతుర్తి నియోజక వర్గానికి నేనే బాస్ అని ఎమ్మెల్యే సామేల్ స్పష్టం చేశారు. తనతో పాటు ఎంపీ మంత్రులకు గౌరవం ఉంటుందని, కాంగ్రెస్ కార్యకర్తలు లీడర్లు గమనించాలని కోరారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి 167 ఇండ్లకు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన పేదల ఒదరికీ ఇంటికి.రేషన్ కార్డులు. అర్హులైన పేదల ఒదరికీ రేషన్ కార్డులు అందజేస్తున్నామని సామేల్ తెలిపారు. ఈ రేషన్ కార్డు పంపిణీ రాష్ట్రంలో మొట్టమొదటిగా తుంగతుర్తి నియోజ కవర్గం లోని తిరుమలగిరి 2025 జూలై 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు చెప్పారు. ప్రజా పాలన ప్రభుత్వంలో భాగంగా నిరుపేద కుటుంబాలకు 2 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న మున్సిపల్ భవనాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ దృష్టికి ఇటీవల తీసుకెళ్లానని, ఆ భవనానికి బడ్జెట్ నిధులు కేటాయించడంతోపాటు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. నియోజవర్గానికి నియోజకవర్గానికి నేనే బాస్. మోత్కూరు తో పాటు తుంగతుర్తి నియోజవర్గానికి నేనే బాస్ అని ఇతరులు అరాచకం చేసి జోక్యం చేసుకుంటే సహించలేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గంలోని తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ఇంటిగ్రేడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు చేశామని, అక్టోబర్ తిరుమలగిరిలో 9న జూనియర్ కళాశాల నూతన భవనం ప్రారంభం చేస్తున్నట్లు చెప్పారు. మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిని చేయాలని ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



గ్రామాలలో నియమించే గ్రామ శాఖ అధ్యక్షులను మండల పార్టీ అధ్యక్షులు పరిశీలించి తమకు నివేదిక ఇస్తే దాని ప్రకారం నూతన అధ్యక్షుడు నియమిస్తామని, ఇప్పటివరకు ఉన్నటువంటి పాత అధ్యక్షులను తొలగిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఎవరైనా పార్టీని ధిక్కరిస్తే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నిర్మాణం కోసం నిరంతర కృషి చేసిన మున్సిపల్ పరిధిలోని అరెగూడెం గ్రామానికి చెందిన బద్దంనాగార్జున రెడ్డిని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు ప్రకటించారు.. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కాంగ్రెస్ నూతన అధ్యక్షులు బద్దం నాగార్జున రెడ్డి, మండల అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ్మ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, డిసిసి కార్యదర్శి కూరెళ్ళ శ్రీరాములు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ.కార్యదర్శి మందుల సురేష్,జిల్లా గడ్డం సోమ నర్సయ్య, మండల నాయకులు బొడ్డుపల్లి కళ్యాణి చక్రవర్తి,,గనగాని నర్సింహ్మ, కోమటి జనార్ధన్, సుంకిశాల.అనిల్, చేతరాశి అంజయ్య, లెంకల వేణు, చింతల విజయ భాస్కర్ రెడ్డి, బందెల రవి, పాలోజు శేఖరాచారి, అర్ధ ప్రతాప్ రెడ్డి సదర్శపూర్ సర్పంచ్.మునుకుంట్ల నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలు, కోతుల బెడదకు చెక్ పెట్టాలి

**- రెండు రోజుల్లో చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తాం: బీఆర్ఎస్**

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 25 ,వార్త వేదిక సూర్య**

భువనగిరి పట్టణంలోని వివిధ వార్డుల్లో, ముఖ్యంగా 27వ వార్డులో కుక్కలు, కోతుల బెడదను తక్షణమే నియంత్రించి ప్రజల భద్రతకు చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పట్టణంలోని నివాస ప్రాంతాల్లో కుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. కోతుల బెడద కూడా పెరిగిపోవడంతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, వృద్ధుల భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగే స్థాయిలో కుక్కలు, కోతుల సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు వచ్చినా శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం లేదన్నారు. కుక్కల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు కోతులను పట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు



ప్రజల భద్రత విషయంలో అధికా రులు నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని కిరణ్‌కుమార్ హెచ్చరి ంచారు. రెండు రోజుల్లోగా సమస్యపై స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే వందలాది మంది ప్రజలు, పార్టీ కార్యకర్తలతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తా మని ప్రకటించారు. ప్రజలకు ఇబ్బ ందులు తలెత్తకుండా అధికారులు తక్షణమే స్పందించి కుక్కలు, కోతుల బెడదను నియంత్రించాలని కోరారు. ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్వాతి మహేష్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడలకు ఎంపికైన త్రినిటి పాఠశాల విద్యార్థులు



**చౌటుప్పల్ సెప్టెంబర్ 25 వార్తా వేదిక సూర్య:**

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని త్రినిటీ పాఠశాలకు చెందిన విద్యార్థులు కట్టంగూర్ మండలం చెరువు అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్జీఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ కెవిబి కృష్ణారావు మరియు ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ ఉజ్జిని మంజుల తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు అండర్ 14 బాలికల విభాగం : జి.ప్రేక్ష, కె.ఆకాంక్ష అండర్ 14 బాలుర విభాగం: పి జ్ఞానేశ్, సూర్య ప్రకాష్ అండర్ 17 బాలుర విభాగం : బి.పవన్ కుమార్ అండర్ 17 బాలికల విభాగం : జి.హర్షిత ఎంపికైన క్రీడాకారులను మరియు వ్యాయామ ఉపాధ్యాయులు సందీప్, నందిని లను చైర్మన్ కృష్ణారావు గారు మరియు ప్రిన్సిపల్ మంజుల గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేశునికి ప్రత్యేక ప్రజలు

**మోత్కూరు, సెప్టెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద శుక్రవారం 5వ,వార్డు కౌన్సిలర్ మొగుళ్ల అనురాధ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు



# బాధిత కుటుంబానికి సంజీవ రెడ్డి ఆర్థిక సాయం



**మోటకొండూరు, సెప్టెంబరు 25 (వార్త వేధిక సూర్య):-**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామానికి చెందిన ఏనుగు మధుసూధన్ రెడ్డి కుమార్తె పల్లవి ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు యేల్లంల సంజీవరెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. పల్లవి మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏనుగు సుదర్శన రెడ్డి, పచ్చిమట్ల మధు గౌడ్, మాధవి బాబూ గౌడ్, ఏనుగు రాజీ రెడ్డి, బెజ్జంకి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణపతిని దర్శించుకున్న సంజీవరెడ్డి



**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-**

మోటకొండూరు మండలంలోని చందేపల్లి గ్రామంలో ఏకాదంతాయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు యేల్లంల సంజీవరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుంతలమయంగా మారిన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

**- పల్లివాడ, మునిపంపుల, దుబ్బాక గ్రామాల రోడ్లపై ప్రమాదాల ముప్పు**

**- ఆర్అండ్‌బీ ఈఈకి సర్పంచుల వినతి**

**రామన్నపేట సెప్టెంబర్ 25 (వార్త వేదిక సూర్య ):**

రామన్నపేట మండలంలోని దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ, ఇంద్రపాలనగరం గ్రామాల పరిధిలో గుంతలమయంగా మారి ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని కోరుతూ పల్లివాడ, మునిపంపుల గ్రామాల సర్పంచులు కమ్మంపాటి శ్రీనివాసులు, బొడ్డుపల్లి వెంకటేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్అండ్‌బీ ఈఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ రోడ్లు పూర్తిగా ధ్వంసమై పెద్దపెద్ద గుంతలు ఏర్పడటంతో నిత్యం వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు, రైతులు, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడే పరిస్థితి నెలకొందన్నారు. వర్షాలు పడిన సమయంలో గుంతల్లో నీరు నిలిచిపోవడంతో రోడ్డు ఎక్కడ గుంత ఉందో తెలియని పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ప్రజల రాకపోకలకు అత్యంత కీలకమైన ఈ రోడ్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, తక్షణమే గుంతలను పూడ్చడంతో పాటు అవసరమైన చోట రోడ్డు మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. సమస్యను తాత్కాలికంగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించి ప్రజలకు సురక్షితమైన రహదారి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన రోడ్ల సమస్యపై ప్రభుత్వం, ఆర్అండ్‌బీ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సర్పంచులు కోరారు. వీరి వెంట తుమ్మలగుడం సర్పంచ్ గర్దాసు విక్రం ఉన్నారు



# పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా నాగార్జున్ రెడ్డి నియాామాకం

**మోత్కూరు, సెప్టెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బద్దం నాగార్జున రెడ్డిని నియమించినట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రకటించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య ఆదేశాలు, ఆమోదంతో నాగార్జున రెడ్డికి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా మున్సిపల్, మండల కమిటీలను పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కమిటీల్లో అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసి ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి నాయకుడు,కార్యకర్త సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



**బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తా......పట్టణ.కాంగ్రెస్ అధ్యక్షులు.నాగార్జునరెడ్డి**

మోత్కూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా తనను నియమించడం పట్ల బద్దం నాగార్జున రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి తనకు ఈ బాధ్యతను అప్పగించిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ లకు.ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని నాగార్జున రెడ్డి అన్నారు. మోత్కూరు పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.. ప్రతి వార్డులో పార్టీ కార్యకలాపాలను విస్తరించి ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ అధిష్ఠానం సూచనలు, సీనియర్ నాయకుల సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రజలకు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు నాగార్జున రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతర పోరాటం

**- ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం ఐక్య ఉద్యమాలను బలోపేతం చేయాలి**

**- రాష్ట్ర అధ్యక్షుడు బందారపు వెంకటేశం**

**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 25, వార్త వేదిక సూర్య**

కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బందారపు వెంకటేశం అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం తొలిసారి శుక్రవారం భువనగిరికి వచ్చిన ఆయనకు ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయానికి చేరుకున్న బందారపు వెంకటేశంకు ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం నిర్వహించిన ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధానాలను వ్యతిరేకిస్తూ సంఘటిత పోరాటాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, వారి హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమాన్ని కాపాడేందుకు ప్రభుత్వాలు, యాజమాన్యాలపై నిరంతరం ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏఐటీయూసీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని వెంకటేశం కోరారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం తొలిసారి జిల్లాకు వచ్చిన బందారపు వెంకటేశంకు జిల్లా నాయకులు అభినందనలు తెలిపారు. ఆయన



నాయకత్వంలో ఏఐటీయూసీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, ఉపాధ్యక్షులు గనబోయిన వెంకటేష్, కోశాధికారి సామల శోభన్ బాబు, నాయకులు తిరుమలేష్, శ్రీనివాస్, పిన్నం జగన్, లింగాల నరసింహ, పర్వతాలు, రాములు, అశోక్, రమేష్, రవి, కృష్ణ, వెంకటేష్, లింగం తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 128
శనివారం సెప్టెంబర్, 26, 2026



# యాదాద్రి భువనగిరి

# యాదగిరిగుట్ట ఫ్లైఓవర్ తొలగింపునకు గ్రీన్ సిగ్నల్

**ఆలేరుసెప్టెంబర్ 25(వార్త వేదిక సూర్య):**

మాట ఇచ్చి నెరవేరుస్తున్న బీర్ల ఐలయ్యకు స్థానికుల కృతజ్ఞతల యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో అనాలోచితంగా నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జి తొలగింపునకు గ్రీన్ సిగ్నల్ రావడంతో స్థానిక దుకాణదారులు, నివాస ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని స్థానికులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి తమ అభినందనలు తెలియజేశారు. ఎన్నికల సమయంలో యాదగిరిగుట్ట ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఫ్లైఓవర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్ కారణంగా దుకాణదారులు, నివాస ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు త్వరలో తొలగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫ్లైఓవర్ సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. ఇప్పటికే బ్రిడ్జి తొలగింపునకు సంబంధించి అనుమతులు చర్యలకు గ్రీన్ సిగ్నల్ లభించిందని చెప్పారు. వారం రోజుల్లో ఫ్లైఓవర్ బ్రిడ్జి కుదింపు పనులు ప్రారంభమవుతాయని ప్రజలకు హామీ ఇచ్చారు.యాదగిరిగుట్ట అభివృద్ధి భక్తులు స్థానిక ప్రజలు వ్యాపారుల సౌకర్యం కోసం అవసరమైన చర్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని బీర్ల ఐలయ్య తెలిపారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 25, వార్త వేదిక సూర్య :**

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కును లబ్ధిదారుకు అందజేశారు. భువనగిరి పట్టణంలోని 8వ వార్డు ఓల్డ్ రాంనగర్‌కు చెందిన కంచి మహాలక్ష్మికి రూ.35 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ప్రతినిధుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, 8వ వార్డు కౌన్సిలర్ తహెరా బబ్లు, 9వ వార్డు కౌన్సిలర్ బొంతల నర్సింగ్‌రావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**



**తుంగతుర్తి, సెప్టెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** సహకార సంఘాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సంఘం చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో సహకార సంఘాల ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు, పంట రుణాలు అందించే విధానాన్ని మరింత సులభతరం చేశారన్నారు. వర్షాలు తక్కువగా ఉన్నందున యాసంగిలో పంటలు సాగు చేసే రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేస్తే లాభదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం వర్షాలు లేక వ్యవసాయ రంగానికి కావలసిన సాగునీరు లభించడం లేదని దానిని దృష్టిలో ఉంచుకొని రైతులు పంటలు సాగు చేసుకోవాలని కోరారు. గత రెండు సంవత్సరాల నుండి సహకార సంఘం ద్వారా చేపట్టిన ధాన్యం కొనుగోల్ల నివేదిక మరియు రైతులకు అందిస్తున్న ఎరువులు విత్తనాల పూర్తి నివేదికను తమకు అందజేయాలని సీఈవో వెంకటేశ్వర్లును ఆదేశించారు. సహకార సంఘం కార్యాలయం నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**- చెక్ డ్యాంల నిర్మాణంతో రైతాంగానికి మేలు**

చెక్ డ్యాంల నిర్మాణంతో రైతాంగానికి ఎంతో మేలు చేకూరిందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి ధర్మారం బిక్కేరు వాగులో నిర్మించిన చెక్ డ్యాం జల కలను సంతరించుకొని అలుగు పోస్తుండడంతో వాగులో ప్రవహిస్తున్న జలాలకు ఎమ్మెల్యే పసుపు, కుంకుమ చల్లి పూజలు నిర్వహించారు. చెక్ డ్యాంల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరిగి సాగునీరు పుష్కలంగా లభిస్తుందని అన్నారు. అనంతరం ధర్మారం గ్రామంలో నిర్మిస్తున్న పాఠశాల భవనాన్ని పరిశీలించి పనులు వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చేదే చంద్రయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విద్యాసాగర్, సోమన్న, ఆయా గ్రామాల సర్పంచులు రాచకొండ రమేష్ లింగస్వామి శ్రీకాంత్, అంబేద్కర్, బాలశౌరి, సింగిల్ విండో డైరెక్టర్లు నర్సిరెడ్డి, అశోక్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు జోజి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మేకల పవన్, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, సురేష్, సోమిరెడ్డి, రవీందర్ రావు, వీరయ్య, నరేష్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అరూర్ గ్రామ యూత్ కమిటీ ల వినాయక శోభాయాత్ర లో పాల్గొన్న వాకిటి అనంతరెడ్డి



**వలిగొండ, సెప్టెంబర్ 25 (వార్తా వేదిక సూర్య ):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో శుక్రవారం రోజు వినాయక నిమజ్జనం సందర్భంగా ఫ్రెండ్స్ స్టార్ యూత్, కింగ్స్ యూత్, జై శ్రీరామ్ యూత్ ల ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన వినాయక విగ్రహ మండపాలను సందర్శించి వినాయక నిమజ్జల శోభాయాత్ర నిర్వహించు యూత్ కమిటీ సభ్యులకు విరాళం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి. ఈ నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయ సాధనకు.ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మోత్కూరు, సెప్టెంబర్ 25 ( వార్త వేదిక సూర్య):** అంత్యోదయ ఏకాత్మ మానవ వాద సిద్ధాంతలకు రూపకర్త, సంఘసంస్కర్తగా, ఆర్థికవేత్తగా, రాజకీయ నాయకుడిగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని బిజెపి మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పనకబండ గ్రామంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానికులకు పండ్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఇంచార్జీ గౌరవ్ శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షులు గుంటి సతీష్, స్థానిక నాయకులు నల్లపోగుల వెంకటేష్, మహేశ్వరం నిఖిత, బత్తిని మురళి, కలిమెర రామ నర్సింహ్మా,నల్లమాల మహేందర్,నారాయణ,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు



# వీర పెద్దులకు ఘన నివాళి



**మోత్కూరు, సెప్టెంబర్ 25 ( వార్త వేదిక సూర్య):** బి.ఆర్.ఎస్.పట్టణ సీనియర్ పార్టీ నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మెన్ కూరెళ్ళ వీరపెద్దులు ఇటీవల అకాల మృతి చెందారు. శుక్రవారం అకాల మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బద్దం నాగార్జున రెడ్డి , డిసిసి కార్యదర్శి కూరెళ్ళ శ్రీరాములు, మండల అధ్యకులు రాచకొండ బాలరాజు గౌడ్ ,యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలి

**సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి**

**వలిగొండ, సెప్టెంబర్ 25**

**( వార్తావేదిక సూర్య ):**

దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓటర్ల ఓటు చోరీకి పాల్పడిన కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని ప్రతి పౌరుడి హక్కు అని పౌరుల హక్కులను కాపాడవలసిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని తెలిపారు అలాంటి బాధ్యతాయుతమైన ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ గా బాధ్యత వహిస్తున్న జ్ఞానేష్ కుమార్ భారత రాజ్యాంగ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వంతో కుమ్మక్కై ఎన్నికల కమిషన్ లో సభ్యులుగా ఉన్న సుఖ్ బీర్ సింగ్ సందు, వివేక్ జోషిలు 14 సార్లు సర్ ఎన్నికల ప్రక్రియపై అభ్యంతరాలు చెప్పిన జ్ఞానేష్ కుమార్ వాటిని ఖాతార్ చేయకుండా నిరంకుశత్వంతో వ్యవహరి ంచాడన్నారు కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటర్ల డేటా బేస్ ,ఎన్నికల నిర్వహణ, ఎన్నికల జాబితా సాఫ్ట్వేర్ సంబంధించిన అంశాలపై ఇద్దరు సభ్యులు అభ్యంతరాలు చెప్పిన వాటిని పక్కనపెట్టి కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికల ఏజెంటుగా వ్యవహరించిన జ్ఞానేశ్ కుమార్ కు ఎన్నికల చీఫ్ కమిషనర్ గా కొనసాగే అర్హత లేదన్నారు ఆయనను వెంటనే ఆ పదవి నుండి కేంద్ర ప్రభుత్వం తొలగి ంచాలని డిమాండ్ చేశా రు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, కూర శ్రీనివా స్, కందడి సత్తిరెడ్డి, వాకిటి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి, మండల కమిటీ సభ్యులు కల్యారి రామ చంద్రర్, దుబ్బ లింగం, నాయకులు కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య,శీలం ఇందిర,చేగూరి నరసింహ, చేగూరి నగేష్, వేముల అమరేందర్, గంగాపురం వెంకటేశం,పోలేపల్లి ఉప్పలయ్య, సలిగంజి రాజయ్య, రుద్రపల్లి రామలింగం, కోర బోయిన మహేందర్,మైసొల్ల నరేందర్, కందుల మత్స్యగిరి, సంగపాక నవీన్,గణేష్,తదితరులు పాల్గొన్నారు.




# రాములు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు

**ఆలేరు మున్సిపల్ టౌన్ , సెప్టెంబర్ 25**

**(వార్త వేదిక సూర్య) :**

ఆలేరు పట్టణానికి చెందిన డాక్టర్ లక్కాకుల రాములు గారు ఈరోజు మృతి చెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రాములు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది.



# అక్టోబర్ 5న జరిగే బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

**- ఎమ్మార్పీఎస్ కరపత్రాల ఆవిష్కరణ**

**మోటకొండూరు/సెప్టెంబరు 25(వార్త వేధిక సూర్య):-** దళితుల సమస్యల పరిష్కారం కోరుతూ అక్టోబర్ 5వ తేదీన అడ్డగూడూరు నుంచి భువనగిరి వరకు నిర్వహించే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మోటకొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ర్యాలీకి సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరిం చారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ ఆదేశాల మేరకు.. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరేళ్ల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళితులకు అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని, ఎస్సీల అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చాలని, అలాగే అర్హులైన మాదిగలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బైరపాక నాగరాజు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి సంఘీ స్వామి, మాదిగ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగల్ల రమేష్, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి వెంకట్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం మహేందర్, జిల్లా గౌరవాధ్యక్షులు పోలేపాక బిక్షపతి పాల్గొన్నారు. అలాగే జిల్లా, మండల స్థాయి నాయకులు బొట్ల అనిల్, వెల్మజాల యాదయ్య, కలకుంట్ల రమేష్, బైరపాక సురేష్, వంగపల్లి చిరంజీవి, ముద్దేపాక కృష్ణ, కూరేళ్ల మచ్చగిరి, ఇటికాల బాలరాజు, బోగారం మురళి, జేరిపోతుల గిరి, దత్తారం నరేష్, గంధమల్ల చంద్రయ్య, కొల్లూరి మధు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.









Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**